# ఋగ్వేద రహస్యం



డా॥ జి. అరుణ కుమారి

ఋషిః మధుచ్ఛన్దనుడు, అగ్ని, ఛందస్సుః గాయత్రి

"అగ్నిమ్,ఈళే,పుర్మ్ఃహితం,యజ్ఞస్య దేవ

ఋత్విజం ! హోతారం రత్న ధాతమమ్"

| | | |
|---|---|---|
| పురోహితం | - | ప్రాణులకు హితము కూర్చు పురోహితుడును |
| యజ్ఞస్య | - | యజ్ఞములకు |
| ఋత్విజం | - | ఋతుక్రమమును నిర్వహించువాడను |
| హోతారం | - | దేవతలనాహ్వానించువాడు |
| రత్నధాతమం | - | శ్రేష్ఠుడైన |
| దేవం | - | స్తుతింపదగిన |
| అగ్నిం | - | అగ్నిని |
| ఈళే | - | స్తుతించుచున్నాను |

1. రెండవ ఋక్కునందు అగ్ని శబ్దాన్ని

2. ఈడ (డ్నళ) ధాతువు దేవతాస్తుత్యర్థమున ప్రసిద్ధం . ఈ అర్థంలో చాలా ఛాయలు కనిపిస్తాయి. సరిగ్గా ఏ ఛాయాజ్ఞానంతో ప్రయోగింపబడిందో తెలుసుకోవాలి.

ఈ ధాతువు పూజ, యాచన, (ప్రార్థన), అద్వేషణం అను ఈ సన్నిహిత సమపర్కమున్న అర్థాలకు చెల్లుతుంది. (నిరు 7 అ ,4 పా.2,3).

ఈళా - నమస్యః

ఈడ్యో - వందశ్చ ఈశ్యాయ జత్రాః వేదప్రయోగములు 3-27-13,10-110-3,1-14-18 కావున ఈడ యొక్క అర్థము నమస్సు.

ఈఢ్యః అనగా హవిరాజ్యములచే దీపనార్హుడు అని దుర్గాచార్యుడు పేర్కొన్నాడు.

యాస్కుడు ఇంకొకచోట ఈళతే అనగా యాచంతి, స్తువంతి, వర్ధయంతి, పూజయంతి అని "ఈళే చత్వాయజమానోహవిర్భిరీళే సఖిత్వం సుమతిం ని కామః" 3-1-15 అని ఇట్టి సందర్భాలందు అధ్వేషణార్థమై సమర్థవంతంగా కనబడుతుంది. అధ్వేషణ అనగా మనకంటే

మేటీయైన దానికొరకై తీవ్రమైన యిచ్ఛ కన్నా, వందనము కన్నా, యజనము కన్నా ఈషతా భిన్నం కనిపిస్తుంది. ఉత్కటమైన యాశంస. (ఊర్ధ్వమాధ్యాత్మికంగా, భౌతికంగాదు) (శ్రీ అరవిందునిచే ఆా ఒఆఓ్ష అని ఆంగ్లంలో ఈడ ధాతువు అనువదింపబడింది)

3. రత్నము యాగఫలరూపమైన రత్నమని భాష్యము. కాని ఈ శబ్దం వేదంలో ఆనందార్థమున ప్రయోగింపబడింది. ఉపనిషత్తులో అనందానికి ప్రత్యేకార్థమున్నట్లే రత్న శబ్దానికి వేదంలో ఒక ప్రత్యేకార్థముంది. ఈ క్రింది ప్రయోగములచేత ఇది సుస్పష్టం అవుతుంది. "ఒక్కొక్క దానియందు ఏడేడు కల మూడు రత్నములను వారు (ఋభు దేవతలు) మాకై నెలకొల్పుదురు గాక" 1-20-7. దేవతలచే భజింపబడు తన రత్నమును గూర్చి అగ్ని మమ్ము దోడ్కొని పోవుగాక" 4-1-10. "ఇంటింటను ఏడు రత్నముల నెలకొల్పుచు అగ్ని కూర్చున్నాడు." 5-1-5. ఇట్లే సోమ రుద్రులును "ఇంటింట సప్త రత్నములను" నెలకొల్పుదురు 6-74-1, ఇట్టి అనేకప్రయోగాల వల్ల రత్న శబ్దం ఒకానొక ఆంతరంగికమైన అర్థము. ఇంచుమించు పారిభాషికమైన అర్థములో ప్రయోగింపబడుతుందనుట నిశ్శంకము. చూ.5-49-2.

4. హోత - పిలుచువాడు. హు ధాతువు వ్రేల్చుట యందు పరిపాటియై పోయింది. కాని దాని పూర్వ అర్థం పిలుచుట. హోమము, హవనము. చూ.జుహూమసి మొదలగు రూపాలు.

ఈఢ్యః ఇచట భవిష్యదర్థము లేకపోవుట విశదం. ఈడితః ప్రస్తుతింపబడినవాడు అని భూతార్థంలో అథం చెప్పుకొనదగదు. ఈఢ్యః - స్తుతించుటకు అత్యినవాడు. ఇది ముందుకాలనికి చెల్లుతుంది.

ఇట్లే ఈశావాస్యమున ' ఈశాతివాస్యం' ఈశునిచే వసించటమైనది. ఈశుడు నివశింపనైనది ఈశ్వరునకు నివాసం.

ౢ ఈ స్తుతి తీవ్రగుణ శంసచే ఊర్ధ్వముఖమైనది. దేవతను బడయుటకై హృదయమునందుండి జ్వాలవలె బయలు వెడలే ఉత్కట కాంక్ష " ఈద ధాతువునందీ అర్థ కలదు. ఈడ ధాతువును అనువదించినప్పుడెల్ల ఈ భావం అనుసంధించుకొనవలెను

అనువాదమున ఇది సులభముగా ఇమడక పోవుటచే ఈ విషయమీ టిప్పణి యందు వివరింపవలసి వచ్చినది. అది ఛాయ మాత్రమై. టిప్పణి మొదలగు అవలంబముల బట్టి ఋషుల భాషనెరిగినవారు మాతృకను కల్పనా వస్తువుతో ప్రత్యక్షం చేసికొంటారు.

* అగ్ని పూజకుని అవస్థా విశేషములు అనుసరించి యజ్ఞమును నడుపును. సాధకుని స్థితిని గమనించి ఏ దేవతను ఎప్పుడు పిలువవలెనో అగ్ని యెరుగును. అందుకనియే యజ్ఞమున కతడు ముందుండును. అతడు పురోహితుడు.

భావం :

దేవుని అగ్నిని స్తోత్రము చేయుచున్నాను. పురోహితుడతడు యజ్ఞమునక ఋతువుల క్రమమునను సరించి పూజనిర్వహించును దేవతలనీతడాహ్వానించును. మనయందానం దమును (శ్రేష్ఠముగా స్థాపించువాడు) మిక్కిలి తెస్సగా నెలకొల్పువాతడే.

2. "అగ్నిః పూర్వేభి ఋషిభిరీడ్యో
నూతనైరుత సదేవా ఏహవక్షతి"

అగ్నిః పూర్వేభిః, ఈడ్యః నూతనైః ఉత, సః,
దేవాన్, ఆ,ఇహ,వక్షతి

| | | |
|---|---|---|
| అగ్నిః | - | ఓ అగ్ని |
| పూర్వేభిః | - | ప్రాచీనులు |
| నూతనైః | - | అర్వాచీనులు |
| ఉతః | - | భావికాల |
| ఋషిభిః | - | ఋషులచేత |
| ఈడ్యః | - | స్తుతింపదగిన |
| సః | - | అతడు |
| ఇహ | - | ఈ యజ్ఞమునకు |
| దేవాన్ | - | దేవతలను |
| అవక్షతి | - | తీసికొని వచ్చును |

1. ఇచట సముచ్చయార్థము
2. దేవాన్, ఆ,ఇహ,వక్షతి
3. 'వహ' (ఉప్రాపణే) ధాతువు యొక్క వైదికరూపము.

1. అగ్ని శబ్దమునకు యాస్కాచార్యునిచే అనేక నిర్వచనములు చూపబడినవి. దేవసేనను తాను అగ్రమున నుండి నడపును గావున అగ్రనణ్షీఃఅగ్నిః, యజ్ఞములందు గార్హపత్య స్థానమునుండి తూర్పువైపున స్థాపింపబడు ఆహవనీయ దేశమునకు కొనిపోబడును (అగ్రం యజ్ఞేషు ప్రణీయతే) కావున అగ్నియయ్యెనను వేరొక కల్పన. తాను మిక్కిలి వంగుచు తన అంగమగు జ్వాలను కట్టెలను దహించుటకును హవిస్సును హుతము తన అంగమగు జ్వాలను కట్టెలను దహించుటకును హవిస్సును హుతము చేయుటకును నడుపును (అంగం నయతి సంనమమానః) కావున అగ్నియన ఇంకొక కల్పన. స్థౌలష్ఠీవియను ఒక పూర్వాచార్యుడు అక్నోపనుడు అగుతచే అగ్నియని అనగా కట్టెలు మొదలైన వానిని స్నిగ్ధము చేయడు, రూక్షము చేయును (నక్నోపయతి న స్నేహయతి,యు) శాకపూణియను ఆచార్యుడు మూడు ధాతువులనుండి అగ్ని శబ్దమును వ్యుత్పన్నము చేసెను. ఇణ్ గత్మౌఅంజూవ్యక్తి (మక్షణ కాంతి గతిష్నుణీఇ ప్రాపణే ఇది ఆమూడు ధాతువులు. మొదలు ధాతువునుండి 'అయన' శబ్దము కలుగును. శాకపూణి ఇందలి అకారమునేరికొనినాడు. రెండవధాతువు 'అనక్తి'. అందు కకారమునకు గ కారాదేశము చేసియూ గకారమును సమగ్రహించినాడు. లేదా, దహతి ధాతువున్నది.దనివలన దగ్ధమగును. అందులోని గకరమే చలునన్నాడు. 'నీ' 'ధాతువు' ఉన్నదున్నట్లుగా హ్రస్వము చేసినాడు. ఇట్లే మూడుధాతువుల నుండియు అగ్ని శబ్దము నిర్మించినాడు. దీని అర్థమేమనగా యజ్ఞభూమికి పోయి (గమనార్థము మొదటిధాతువు) హవిస్సులను హుతము చేసి (ఇది దహనధాతువు) దేవతలకందిచును.(ఇచట నీ) లేక నడుము రూపములను వ్యక్తము చేయును (ఇచట అంజ్) దేవతలకడకు హవిస్సులను చేర్చును.

* ఇట్లు పూర్వుల ప్రశంస వేదమున అనేక సందర్భాలలో కనిపిస్తుంది. మనుష్యులకింతవరకు తెలిసిన ప్రాచీన గ్రంథము వేదము. వేదఋషులు తమకంటే ప్రాచీనులగు ఋషులనుల్లేఖించి తమను తాము నవీనులుగా భావించుకొనుట వలన కాలము ఒక్క అవధిలేని పశ్చాత్ప్రసారముచే మన హృదయము వెనుకకు గొంపోబడి విస్మితమగుచున్నది.

యాస్కాచార్యునిచే ఉల్లేఖింపబడిన నిర్వచనములందు నిర్వచనవాదుల కల్పన అవ్యాహతంగా నిరంకుశ ప్రయోగాలను పరిశీలించగా ఇప్పుడు, మునుపు నిర్వక్తలకొకటియే దోషము స్వకపోల కల్పనము. యాస్కుడును అవసరము లేకయే వైదిక శబ్దములకే కాక విచిత్రములగు వృత్పత్తుల ప్రాసంగికముకముగా శాస్త్రం ప్రయోగించు శబ్దములకు కూడ శబ్ద నిర్వచనము నెరపును.

భావం :

అగ్ని పూర్వఋషులచేతను నూతనఋషులచేతను స్తుతింపనైనవాడు. అతడు దేవతలను ఈ యజ్ఞానికి తీసుకొని వచ్చును.